## 64

# తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు వాస్తవాలు

## (20:11-15)

ఒక ఉదయపు పెందలకడ, రాత్రి నిద్రపట్టని ఒక లాయర్ తన భవిష్యత్తును గూర్చి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. కోరని ప్రశ్నలు ఈ యువకుని మనస్సులోనికి వస్తూ ఉన్నాయి:

"ఈ లా పరీక్ష పాసయ్యిన తరువాత ఏమి చేస్తావ్?"

"లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తాను."

"ఆ తరువాత ఏమి?"

"నేను ధనవంతుడనౌతాను."

"అటు తరువాత ఏమి?"

"ఉద్యోగ విరమణ చేస్తాను."

"ఆ మీదట?"

"నేను చచ్చిపోతాను."

"ఆ పైన ఏమిటి?"

జవాబు వచ్చేసరికి ఒక క్షణం ఆగి, ఆ తరువాత నెమ్మదిగా: "తీర్పు" అని జవాబు వచ్చింది.

తీర్పులో దేవుని ఎదుర్కోవాలనే ఆలోచన ఆ యువకుని జీవితాన్ని మార్చివేసింది[1] – అది నీ జీవితాన్ని కూడ మార్చగలదు. గొప్ప రాజ కార్య దురంధురుడైన Daniel Webster తనకున్న అత్యంత ప్రధానమైన ఆలోచన ఏదైనా ఉంటే చెప్పమని ఒకసారి అతనిని అడిగారు. "దేవుని పట్ల వ్యక్తిగతమైన బాధ్యత నా మనస్సుకు అత్యంత ప్రధానంలో ఆక్రమించుకొని యుంటుందని" బదులిచ్చాడు.[2]

సొలొమోను యిలా వ్రాశాడు, "యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, ... నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము" (ప్రసంగి 11:9). మార్స్ కొండమీదనున్న ఫిలాసఫర్స్‌తో – "ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించాడు" అని పౌలు తెలిపాడు (అపొస్తలుల కార్యములు 17:30,

31). “మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలెనని” పౌలు కొరింథులోని క్రైస్తవులకు వ్రాశాడు (2 కొరింథీయులకు 5:10ఎ). “మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును” అని హెబ్రీయుల రచయిత అన్నాడు (హెబ్రీయులకు 9:27).

ప్రకటన 20 మొదటి భాగంలో, సాతాను యొక్క అంతాన్ని (గతిని) మనం చూచాం. దేవుని వెంబడించువారి అంతాన్ని 21, 22 అధ్యాయాలలో చూద్దాం. మన ప్రస్తుత లేఖన భాగం (20వ అధ్యాయం తరువాత భాగం) 20:1–10కి చివరి రెండు అధ్యాయాలకును మధ్య వంతెనగా ఉంది. సాతానును వెంబడించుటలో నిలకడగా ఉన్న గమ్యాన్ని అది బయలుపరచుతుంది. 20:11–15లోని సందేశం ప్రతి ఒక్కరికి – నీకు కూడా. “తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు వాస్తవాలను” అది ప్రకటిస్తుంది.

## తీర్పు దినమనేది ఒకటుంది (20:12)

వచనం 12లో మనం యిలా చదువుతాం, “మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని … తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి.”

మత్తయి 25:31–46లో వంటి తీర్పును గూర్చిన కొన్ని వర్ణనలు లేఖనాల్లో ప్రత్యక్షమౌతాయి. ప్రకటన 20లో తీర్పు దినాన్ని గూర్చి “బహు కఠినమైన ఆర్థిక వ్యవహారముతో వర్ణించబడింది.”[3] T. F. Glasson చెప్పినట్టు, “అది క్లుప్తంగా ఉన్నప్పటికి, అంత్య తీర్పు యొక్క బహు ఉద్రేకము కలిగించెడు వర్ణనలలో యిది ఒకటి.”[4]

ప్రకటన 20:11–15 అంత్య తీర్పు దినాన్ని గూర్చి మాట్లాడుతుందని నేను మొదట స్థాపించవలసియుంది. రోము మీద పడిన తాత్కాలిక తీర్పు యొక్క సింబాలిక్ రెప్రెసెంటేషన్ యిది అని కొందరు తలంచుతారు. అది సాధ్యమే, కాని[5] చివరి తీర్పు యిక్కడ దృష్టిలో ఉండియున్నట్టు చెప్పబడింది – నేను ఏకీభవిస్తున్నాను. ఈ క్రిందివాటిని ఆలోచించు:

(1) ప్రకటనలో ఈ తీర్పు దృశ్యానికి ముందు జరిగినది ఏదో అది మరి ఏ తీర్పు దినానికి ముందు జరుగలేదు: సాతాను బహిష్కారము చేయబడ్డాడు (20:10). ఈ ప్రస్తుత యుగము ముగిసేవరకు సాతాను నరకంలో పడవేయబడదు.

(2) చివరి తీర్పు దినము యొక్క ప్రాథమిక ప్రథమ సూత్రాలు ఈ లేఖనం కలిగియుంది: మృతులు లేపబడతారు; తీర్పు తీర్చబడడానికి ప్రతి ఒక్కరు ప్రభువు ఎదుట నిలుస్తారు. దుష్టులు నరకానికి వెళ్లతారు, నీతిమంతులు పరలోకం వెళ్లతారు (మత్తయి 25:34, 41, 46 చూడు). Rubel Shelly ఏమన్నాడంటే, “క్రొత్త నిబంధనలోని మిగిలినదానిలో ఆ దినాన్నిగూర్చి బయలుపరచబడిన ప్రతి వేరైన వాస్తవంతో ఈ తీర్పు దృశ్యం సంపూర్ణంగా అనుగుణమైయుంది.”[6]

(3) ఈ తీర్పు దృశ్యం మరొక మూల సూత్రం కలిగియుంది. అలాటిది ప్రకటనలో మరి ఏ తీర్పు దృశ్యమందును లేదు: మరణం నశింపజేయబడడం (20:14). క్రీస్తు యొక్క ప్రస్తుతపు ఏలుబడి ముగియువరకు మరణము నశింపజేయబడదు (1 కొరింథీయులకు

15:25, 26).

(4) ప్రకటన గ్రంథము ఉన్నత స్థాయికి కట్టుకొంటూ వస్తుంది. 20నుండి 22 అధ్యాయములవరకు "ఒకే విషయం ఎక్కువగా చెప్పడమైతే," గ్రంథం యాంటి క్లైమాక్స్‌కు వస్తుంది. W. B. West Jr. యిలా రాశాడు, "ప్రకటన గ్రంథమంతటి కడపటి రంగం 20వ అధ్యాయపు చివరి భాగం మరియు 21, 22 అధ్యాయముల అంతమునైయుంది. అవి మొత్తం క్లైమాక్స్‌ను పరిచయము చేస్తున్నాయి."[7] ఈ కారణాలను బట్టి, 20:11–15 చివరి తీర్పు దినాన్ని గూర్చి మాట్లాడుతుందని నేను తీర్మానించాను.

ఒకే గొప్ప తీర్పు దినం గురించి బైబిలు మాట్లాడుతుందని నేను నొక్కి చెప్పాలి. పలు శరీర పునరుత్థానాలను గూర్చి ప్రిమిల్లేనియలిస్టులు (వెయ్యేండ్ల పరిపాలనావాదులు) ఉపదేశిస్తారని నేను ముందుగా ప్రస్తావించాను. ఎక్కువమంది పలు తీర్పు దినాలను గూర్చి కూడ ఉపదేశిస్తారు.[8] అయితే, బైబిలు ఒకే ఒక్కదాన్ని గూర్చి బోధిస్తుంది. ప్రభువైన యేసు తరచుగా "అంత్య దినమును" గూర్చి పలికారు (యోహాను 6:39, 40, 44, 54). నీతిమంతులు "అంత్య దినమున" లేపబడతారు (యోహాను 11:24), మరియు దుష్టత్వము "అంత్య దినమున" తీర్పు తీర్చబడుతుంది (యోహాను 12:48). "అంత్య దినము" ఒక్కటే ఒక్కటి ఉండగలదు – మృతులు లేపబడు దినము, ప్రతి ఒక్కరు తీర్పును ఎదుర్కొనే దినము.

తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన మొదటి వాస్తవం ఏమంటే, తీర్పు తీర్చబోయెడి దినము ఒకటి ఉందని. Edward McDowell యిలా రాశాడు, "మన ప్రీచింగ్‌లో ఎక్కువగా … చరిత్రలో దేవుని హస్తము, గమ్యమువైపునకు పరిపూర్ణత పొందు దిశగా చరిత్రను నడిపించుట అనేదానిలోనే మునిగిపోయాం. సంపూర్ణ సిద్ధి కలిగేలా దేవుడు తెస్తున్నాడనే దృఢమైన నిశ్చయత … మనకు అవసరం."[9] "సంపూర్ణ సిద్ధి కలిగేది" తీర్పు దినముననే. భూమిమీదనున్న జీవితం ఆ మహా గొప్ప సంభవంవైపు పరుగిడుతుంది. లోకపు చరిత్ర ఆ క్షణంనొద్దకు దిగి వస్తుంది.[10]

## ప్రభువు నీ తీర్పరియైయుంటారు (20:11)

ఆ దినపు వర్ణనను యోహాను ఆరంభిస్తూ యిలా అన్నాడు, "మరియు ధవళమైన మహా సింహాసనమును దానియందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని" (11ఎ వ.). ఈ సింహాసనాన్ని మొదట మనం 4వ అధ్యాయంలో చూచాం: మహా విశ్వం యొక్క కేంద్రంలో ఆ సింహాసనముంది. "ధవళమైన" అని అది ఎందుకు వర్ణించబడిందంటే, దానిమీద ఆసీనుడైనవాడు పరిశుద్ధుడు. అది "మహా" అని ఎందుకు పిలువబడిందంటే, అది ప్రతి ఒక్క సింహాసనానికి పైన ఉంది గనుక.

"దానిమీద ఆసీనులైనవారెవరు?" ఆ సింహాసనము "దేవుని న్యాయపీఠమనబడింది" (రోమా 14:10), మరియు అది "క్రీస్తు న్యాయపీఠమనబడింది" (2 కొరింథీయులకు 5:10). తండ్రియు కుమారుడును ఆ సింహాసనం మీద ఆసీనులైయున్నారు,[11] యిద్దరును తీర్పుతో పని కలిగియున్నారు. దేవుడు "తాను నియమించిన మనుష్యునిచేత నీతి

ననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్మటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు" అని పౌలు తెలిపాడు (అపొస్తలుల కార్యములు 17:31). దేవుడు "యేసుక్రీస్తుద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించునని" కూడ పౌలు వ్రాశాడు (రోమా 2:16).[12]

సింహాసనం మీద ఆసీనుడైయున్నవాన్ని గూర్చి "భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను; వాటికి నిలువ చోటు కనబడకపోయెను" అని యోహాను వ్రాశాడు (11బి వ.). "భౌతికమైన కన్నుల ద్వారా మనం ఎరుగగలిగిన లోకము" యొక్క అంతమును ఈ ప్రతిపాదన సూచించియుండవచ్చు.[13] "ఆకాశమును భూమియు గతించిపోవునని" యేసు చెప్పారు (మత్తయి 5:18). "ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమి మీదనున్న కృత్యములును కాలిపోవును" అని పేతురు అన్నాడు (2 పేతురు 3:10).[14] "మొదటి" ఆకాశమును మొదటి భూమియు గతించిపోయి "క్రొత్త" ఆకాశమును, క్రొత్త భూమికి స్థానమిస్తాయి అనే సంగతి తరువాత పాఠంలో మనం చూస్తాం (21:1).

ఏదియెలాగున్నా, ఈ సందర్భంలో, విశ్వం గతించిపోవడం మీద కాక ప్రభువువారి మహిమ మీదనే నొక్కి పలకడం జరిగింది. "సూర్యునికి మంచు (అంతర్థానమైనట్టు) మాయమైపోయినట్టు సింహాసనం మీద ఆసీనుడైయున్నవాడు ఎంత ప్రకాశమైనవాడును వ్యయము చేయగలవాడునైయున్నాడంటే, భూమ్యాకాశములు లయమైపోయాయి."[15]

తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన రెండవ వాస్తవమేమంటే, ప్రభువు న్యాయాధిపతియై ఉంటారు. తన ప్రార్థనా జీవితాన్ని గూర్చి ఒక వ్యభిచార వృత్తి చేసే స్త్రీ ప్రశ్నింపబడింది. ప్రశ్నలకు జవాబులిచ్చుటలో, "[దేవుడు] నాకు తీర్పు తీర్చడు. దేవుడు ఎవరికైనా తీర్పు తీర్చుతాడని నేను అనుకొనను" అని ఆమె అన్నది.[16] ఆ విశ్వాసం మంచిగా ఫీలయ్యేటట్టు ఆమెను చేసింది – కాని అది తప్పు. తీర్పులో, ప్రభువు న్యాయాధిపతియై ఉంటారు, మరియు "ఆయన తీర్పులు సత్యములును, న్యాయములునై యున్నవి" (19:2).

## నీవు అక్కడ ఉంటావు (20:12, 13)

"మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని" అని యోహాను కొనసాగించాడు (12ఎ వ.). తీర్పులో సహితము "దేవునియందు పక్షపాతము లేదు" (రోమా 2:11; అపొస్తలుల కార్యములు 10:34 చూడు). "ప్రముఖులు," "ప్రాముఖ్యత లేనివారు" – అందరు తీర్పులోనికి పిలువబడ్డారు. "అక్కడ గైరు హాజరైనవారు లేరు, మినహాయింపులు కూడ ఏమీ లేవు."[17]

తరువాత వచనం యిలా అంటుంది: "సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను; మరణమును[18] పాతాళలోకమును వాటి వశమందున్న మృతుల నప్పగించెను" (13ఎ వ.). ప్రకటన గ్రంథమంతటిలో, మరణమును పాతాళలోకమును

జతగానున్నట్టు కన్పిస్తాయి (1:18; 6:8). " 'మరణము' నరుని సాధారణమైన గతియై ఉంటుంది. ... 'పాతాళలోకము' చేరే స్థలమైయుంటుంది."[19] 6వ అధ్యాయంలో "మరణము" నాల్గవ రౌతు "పాతాళము"[20] దానివెంట వెళ్లింది. (పేజీ 146 చూడు.)

లోకము యొక్క చరిత్ర అంతటిలో, మరణము మనుష్యుల దేహాలను బలికొనగా, పాతాళము వారి ఆత్మలను (క్లెయిమ్ చేసింది) తనవని చెప్పుకొంది. ఆ "కడపటి మహా దినమున" మరణమును పాతాళలోకమును తమ స్వాధీనంలో ఉంచుకొన్న శరీర ఆత్మలను విడుదల చేయ బలవంతపెట్టబడతాయి.

"సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను." భూమిమీద మరణించినవారు ఎలాగో ఆలాగే సముద్రములో చనిపోయినవారి శరీరాత్మలు మరణము యొక్కయు, పాతాళలోకము యొక్కయు వశం చేయబడతాయి గనుక, "సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను" అనేది గడ్డు ప్రశ్నగా ఉంటుంది. సముద్రములో చనిపోయిన వారికి సరియైన సమాధి చేయబడదు – ఈ జీవిత కాలానంతర ఉనికికి సరియైన సమాధి చేయబడడం అవసరమని సాధారణమైన ప్రాచీన భావన ఉన్నట్టు ఈ గూఢమైన మాటలు తెలుపుతున్నాయట అని చాల మంది రచయితలు తలంచారు. ఎక్కడ ఏ రూపంలో చనిపోయినవారినైనా దేవుడు లేపగలడు లేపుతాడు అని 20:13లోని మాటలు అభయమిస్తాయి. ఆ మాటల భావం ఏమైయున్నా,[21] దేవుని తీర్పును ఎవడును తప్పించుకొనజాలడు అనేది దాని సందేశం.

సముద్రము, మరణము, పాతాళము తమ వశములోనున్న మృతులను అప్పగించెను అనేది పునరుత్థానాన్ని అలంకారంగా మాట్లాడడమైయుంది. "ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవ పునరుత్థానమునకును కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" అని ప్రభువైన యేసు అన్నారు (యోహాను 5:28, 29). "నీతిమంతులకును అనీతిమంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని" పౌలు అన్నాడు (అపొస్తలుల కార్యములు 24:15).[22] క్రీస్తు వచ్చినప్పుడు "మృతులు అక్షయులుగా లేపబడుదురు," "మనము మార్పు పొందుదుము" (1 కొరింథీయులకు 15:52), అప్పుడు ప్రతి ఒక్కరు తీర్పును ఎదుర్కొంటారు.

తీర్పు దినాన నీతిమంతులు సింహాసనం ఎదుట నిలుస్తారనేదాన్ని కొందరు కాదంటారు; ఆ మహా దినము అనీతిమంతులకొరకేనని వారు నిగ్గదీస్తారు.[23] ప్రకటన 20:11–15లో నొక్కి చెప్పబడింది అవిశ్వాసులైనవారికి[24] కలిగే గతియని[25] నేను అంగీకరిస్తా – కాని తీర్పు దినము అనేది అటు నీతిమంతులకును, యిటు అనీతిమంతులకనే సాధారణమైన బైబిలు ఉపదేశంతో ఈ లేఖన భాగపు వివరాలు ఏకీభవిస్తాయి.

పౌలు క్రైస్తవులకు యిలా వ్రాశాడు, "ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించినవాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథీయులకు 5:10). దేవుని న్యాయమైన తీర్పులు బయలు పరచబడు "దినమందు" ఏమి సంభవిస్తుందో రోమా 2:6–8లో అతడు వర్ణించాడు:

> ఆయన [దేవుడు] ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. సత్ క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్య జీవము నిచ్చును. అయితే భేదములు పుట్టించి సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారిమీదికి దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును (9–10 వచనాలు చూడు).

"తీర్పు దేవుని ఇంటివద్ద ఆరంభమగునని" పేతురు గుర్తించాడు (1 పేతురు 4:17). మత్తయి 25లో సత్కార్యములు చేసినవారు సత్క్రియలు చేయనివారు ఒకేసారి తీర్పు పొందుతారు (మత్తయి 25:31–46). మృతులు తీర్పు పొందినప్పుడు నమ్మకమైనవారు బహుమానము పొందే సందర్భమైయుంటుందని ప్రకటన గ్రంథము సూచిస్తుంది (ప్రకటన 11:18). ఒక దినాన మనమందరము దేవుని ఎదుర్కోవలసియుంటుందని లేఖనాలు ఉపదేశిస్తున్నాయి.[26]

తీర్పును గూర్చి ప్రతి ఒక్కటి మనం ఎరుగుదుమని దీని భావమా? ఖచ్చితంగా ఏమి సంభవిస్తుందో మనం అర్థం చేసికోగలమని దీని అర్థమా? తీర్పుకు సంబంధించి యున్న ప్రతి కష్టాన్ని తీర్చగలమని దీని అర్థమా?[27] లేదు, లేదు, లేదు. ఈ జీవితానంతరపు సంగతులను మనం చర్చించడం, పుట్టని పిల్లలు గర్భం తరువాత జీవితాన్ని చర్చించినదాని పోలియుంటుంది. కానప్పటికిని, మనం ఎరగాలని దేవుడు ఉద్దేశించినదాన్ని మనం ఎరుగగలం: తీర్పు దినం ఒకటి ఉంది, ప్రతి వ్యక్తి అక్కడ ఉంటాడు, ప్రతి వ్యక్తియు తీర్పు పొందుతాడు!

తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన మూడవ వాస్తవం నీవు అక్కడ ఉండబోతావు.

## *నీ క్రియలనుబట్టి నీవు తీర్పు పొందుతావు (20:12, 13, 15)*

యోహాను దర్శనములో, సింహాసనము ఎదుట విస్తారమైన సంఖ్య నిలిచియుండగా "గ్రంథములు విప్పబడెను,"[28] "ఆ గ్రంథములయందు వ్రాయబడియున్నవాటినిబట్టి మృతులు తీర్పు పొందుతారు" (12బి, డి వ.).

### దేవుని వాక్యము

విప్పబడిన "గ్రంథములను" గూర్చిన వివరాలు లేఖనం యివ్వలేదు కాని, వాటిలో దేవుని వాక్యము ప్రాముఖ్యమైనదని మనం నిశ్చయం కలిగియుండగలం. ప్రభువు యిలా అన్నారు, "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పినమాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48). మనుష్యుల రచనలను బట్టి కాక – బైబిలును బట్టియే మనం తీర్పు పొందుతాం.

### మన క్రియల రికార్డు

ఎరుకైనట్టే, ప్రజల జీవితాలను గూర్చి కొన్ని పుస్తకాల్లో కొంత రికార్డు ఉంటుంది. (వారి ఆలోచనలు, వారి మాటలు, వారి చర్యలు), ఎందుకంటె, "తమ క్రియల చొప్పున మృతులు తీర్పుపొందిరి" అని రెండుసార్లు మనం చెప్పబడ్డాం (12ఇ, 13బి వచనాలు).

మన క్రియల చొప్పున తీర్పు పొందుతామనే దానికి కొందరు ఆక్షేపణ తెలియజేస్తారు, కాని ఆ సూత్రము బైబిలు అంతటిలో బోధించబడింది. జ్ఞాని యిలా అన్నాడు: "గూఢమైన ప్రతి యంశమునుగూర్చి దేవుడు విమర్శ చేయునప్పుడు ఆయన ప్రతిక్రియను అది మంచిదేగాని చెడ్డదేగాని, తీర్పులోనికి తెచ్చును" (ప్రసంగి 12:14). "ఆయన ప్రతివానికి వాని వాని క్రియలచొప్పున ప్రతిఫలమిచ్చును" అని తీర్పు దినాన్ని గూర్చి పౌలు తెలిపాడు (రోమా 2:5, 6). క్రీస్తు తన తండ్రి మహిమగలవాడై తన దూతలతో వచ్చునప్పుడు "ఎవని క్రియల చొప్పున వానికి ఫలమిచ్చును" అని ఆయన స్వయంగా చెప్పారు (మత్తయి 16:27). "మీలో ప్రతివానికి వాని వాని క్రియలచొప్పున ప్రతిఫలము ఇచ్చెదను" అని తుయతైరలోని క్రైస్తవులకు ఆయన తెలియజేశారు (ప్రకటన 2:23).[29]

"రక్షింపబడడానికి మనలో ఎవడును చాలినన్ని మంచి కార్యములు చేయలేడని" ఎవరైనా ఆక్షేపణ తెలుపవచ్చు. అది నిజమే (ఎఫెసీయులకు 2:8, 9); కాని, "యింతకు విషయం క్రియల ద్వారా రక్షణ అనేది కాదు కాని దేవునితో మనిషికి ఉన్న వాస్తవమైన సంబంధానికి కాదనలేని రుజువుగా ఈ క్రియలుంటాయి" అని Robert Mounce నొక్కి చెప్పాడు.[30] మన క్రియలే మన విశ్వాసాన్ని కనుపరచుతాయి (యాకోబు 2:18), మన ప్రేమ వ్యక్తపరచబడుతుంది (యోహాను 14:15; 1 యోహాను 5:3), ప్రభువు పట్ల మనకున్న ప్రతిచర్య ప్రదర్శించుతుంది (యాకోబు 2:21, 22; ఎఫెసీయులకు 2:10).

మనం చెప్పేది, చేసేది అంతా "రికార్డు చేసే దూతలున్నట్టు" కొందరు ఊహించారు. "తెలియనిది ఏదీలేని, ఏదియు మరచిపోని న్యాయాధిపతియైన దేవుని సర్వజ్ఞతకు"[31] గ్రంథములు సూచనగా ఉండవచ్చు!

ప్రతివారి జీవితం పరలోకంలో "రికార్డు" చేయబడింది అనే వాస్తవం రెండు సంగతులను తెలుపుతుంది: మనలో ప్రతి ఒక్కరు ప్రాముఖ్యమైనవారే, మనం చేసే ప్రతిదీ ప్రాముఖ్యమైనదే. మనం గ్రహించినా లేకపోయినా, ప్రతి ఆలోచన, మాట, చర్య నిత్య పరిణామం కలిగినదైయుంటుంది (మత్తయి 12:36 చూడు).

ఇతరుల చూపుకు వెల్లడిచేయబడిన నా ప్రతి బలహీనతయు పాపముకంటెను మహా భయంకరమైనది – లేక అవమానకరమైనది – కలతపరచేది ఏదీ ఉండదని నేను తలంచుతాను. అందువలన, "రికార్డు పుస్తకాల్లో ఏమి ఉంటుందనేది, … దేవుడు దేనిని జ్ఞాపకం చేసికోవాలని, దేన్ని జ్ఞాపకం చేసికోకూడదని నిర్ణయించుకొన్న దానిమీద ఆధారపడియుంటుందని" త్వరగా గుర్తు చేయనిమ్ము.[32] కొన్ని సంగతులు మరచిపోడానికి ఆయన తీర్మానించుకొన్నందున దేవునికి స్తోత్రము (యిర్మీయా 31:34; హెబ్రీయులకు 8:12)! ప్రత్యేకంగా, తన కుమారుని రక్తంచే తొలగింపబడిన పాపములను ఆయన జ్ఞాపకం చేసికొనడు (రోమా 5:9; ఎఫెసీయులకు 1:7).[33]

మార్టిన్ లూథర్ తన కలలలో ఒకదానిని చెప్పాడు. అందులో పెద్ద పెద్ద గ్రంథాలు గోడల ప్రక్కన బారులు తీర్చి పెట్టియున్న ఒక గదిలోనికి అపవాది వచ్చి వాటిని చదువుమని అతనికి ఆజ్ఞాపించిందట. తన సొంత చేతితో వ్రాయబడిన తన జీవిత గాథ యొక్క రికార్డు కలిగియున్నట్టు ఆ గ్రంథాలను వెంటనే చూచాడు. "ఇది నిజమా? నీవు దాన్ని వ్రాశావా?" అని సాతాను అడిగాడు. ఆ గ్రంథాలను తీసికొని అపవాది

వెదలిపోయేవరకు భయపడినవాడై, కలతచెందినవాడై, మాటలాడలేనట్టుగా చేయబడింది లూథర్ జ్ఞప్తి చేసికొన్నాడు. "ఇది నిజము, ప్రతి మాటయు నిజమే నా చెయ్యి వ్రాసింది, కాని 'యేసుక్రీస్తు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును' " అని వాటికన్నిటికి అడ్డుగా వ్రాయి.[34]

క్రీస్తులోనికి బాప్తిస్మం పొందడం ఆయన రక్తంచే కడగబడడం కంటె మరి ఏ యితర కారణం లేకపోయినట్టయినా (అపొస్తలుల కార్యములు 22:16), అదే చాలినదై యుండాలి! దేవుని వాక్యపు "వెలుగులో నడకను" కొనసాగించడంలో ఆయన రక్తంచే కడుగబడుతునే ఉండడం కంటె వేరే ఏ ఉద్దేశమూ లేకపోయినా (1 యోహాను 1:7), అదే చాలునదైయుండాలి!

పందొమ్మిదవ శతాబ్దపు ముగింపు కాలంలో ప్రాంతీయ వార్తా పత్రికలో స్వీడన్‌కు చెందిన రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబుల్[35] ఒక ఉదయాన మేల్కొని తన సొంత మరణాన్ని గూర్చి చదవడం తటస్థించిందట. "నిన్న చనిపోయిన ఆల్‌ఫ్రెడ్ నోబుల్ డైనమైట్‌ను కనిపెట్టి, యింతకు ముందు ఎన్నడూ లేనట్టు యుద్ధంలో అనేకమంది ప్రజలను చంపే విధానాన్ని రూపించాడు, బహు ధనవంతుడుగా అతడు చనిపోయాడు."

వాస్తవానికి, చనిపోయినవాడు ఆల్‌ఫ్రెడ్ యొక్క అన్న; వార్తా పత్రిక యొక్క విలేఖరి మరణించినవాని సమాధిపై వ్రాయబడిన జ్ఞాపక చిహ్నాన్ని చిందరవందర చేశాడు.

అయితే ఆ వర్ణన నోబుల్‌పైన మహా గొప్ప ప్రభావాన్ని కనుపరచింది. ప్రజలను చాతుర్యంగా చంపే విధానాన్ని రూపించి ఆ విధానంలో బహుగా ధన సంపన్నుడయ్యే దానికి మారుగా వేరే ఏదో ఒకటి చేయడంలో తెలియబడాలని అతడు తీర్మానించుకున్నాడు. గనుక శాంతిని శ్రద్ధతో పెంచే శాస్త్రవేత్తలకును, రచయితలకును నోబుల్ బహుమతిని అతడు ప్రారంభించాడు.

నోబుల్ యిలా అన్నాడు, "తన సమాధిపై వ్రాయబడే జ్ఞాపక చిహ్నాన్ని ప్రవాహపు మధ్యనే దిద్దుకొని క్రొత్తదాన్ని వ్రాయించుకొనే అవకాశం ప్రతి మనిషికి కావాలి."[36]

నేడు నీకు ఆలాటి అవకాశం అనుగ్రహింపబడియుంది. నీ జీవితం ముగిసిందన్నట్టు దాన్ని చూడు. నీవు యిప్పుడే చనిపోయినట్టయితే, తీర్పులో నీ విషయం ఏది బహిరంగం చేయబడుతుందో ఊహించు. నీవు చూచేదాన్ని నీవు యిష్టపడకపోతే, నీ జీవితపు రికార్డును "తిరగ రాయి" – ప్రేమగల, కనికరముగల ప్రభువు చెంతకు తక్షణమే పరుగిడు!

ఆ దినాన, కేవలం చిన్న మార్పు చేసికొనడానికి తమకు కలిగియున్న యావత్తు యిస్తారు – కాని దానికి సమయం గడిచిపోయింది. అయితే నేడు నీవు యేసుక్రీస్తునందు నమ్మికయుంచి ఆయన చిత్తానికి లోబరచుకొని, ఆ విధంగా మార్పు చేసికో – రికార్డులో కేవలం చిన్న భాగమే కాదు, కాని అంతా యావత్తు – యేసుక్రీస్తు రక్తముచేత కడుగబడి శుద్ధీకరించుకో![37]

**జీవ గ్రంథము**

ఒక్క చివరి గ్రంథం తెరువబడింది: "మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను" (12వ వ.).[38] ప్రకటన అంతటిలో జీవగ్రంథము ప్రస్తావించబడింది (3:5; 13:8; 17:8; 21:27[39]); ఇది దేవునికి నమ్మకమైనవారి రికార్డు.[40] ప్రాచీన ప్రపంచంలో,

తమ రాజ్య పౌరులు ఎవరో వారి రిజిష్టరును ఏలికలు ఉంచుతూ వచ్చేవారు. మనిషి చనిపోయినప్పుడు లేదా పౌర హక్కులు పోగొట్టుకున్నప్పుడు మాత్రమే అతని పేరు తొలిగించబడేది. దేవునికి చెందినవారి పేర్లు ఉండే రిజిష్టరే జీవగ్రంథము.[41] వేరు విధంగా చెప్పాలంటే, యేసు రక్తంచే ఎవరి పాపములు కప్పబడ్డాయో వారి పేర్లు ఉండే గ్రంథమది.

తీర్పును గూర్చి నేను ప్రసంగించేటప్పుడు, ప్రజల జీవితపు రికార్డుతో, దేవుని వాక్యాన్ని పోల్చి అటు తరువాత చివరి అధికారంగా జీవగ్రంథాన్ని చెక్ చేసికొనేలా చిత్రించుతా. ఇదంతా ఎందుకంటే, "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను" అని 15వ వచనం అంటుంది. సరిగ్గా అక్కడ ఏమి జరుగుతుందో మనం ఎరుగమని మనం మరల అంగీకరించాలి – అయితే మనం ఏమి ఎరగాలని దేవుడు కోరుతున్నాడో దాన్ని మనం ఎరుగుదాం. మనం దేవుని యెదుట నిలువబడినప్పుడు, గ్రంథాలు తెరువబడతాయి ఈ జీవిత కాలంలో మనం ఏమి చేశామో దానినిబట్టి గ్రంథాలు విప్పబడతాయి మరియు మనం తీర్పు తీర్చబడతాం.

తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన నాల్గవ వాస్తవం నీవు నీ క్రియలచొప్పున తీర్పు తీర్చబడతావు.

## నీవు పరలోకానికైనా లేదా నరకానికైనా పంపబడతావు (20:14, 15)

నీతిమంతులు అనీతిమంతుల యొక్క నిత్య గమ్యాలను గూర్చి మత్తయి 25లోని తీర్పు దృశ్యం మాట్లాడుతుంది:

> అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి – నా తండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలారా, "రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి." ... అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి – "శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి." ... వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్య జీవమునకును పోవుదురు (మత్తయి 25:34-46).

ఏదియెలాగున్నా, ప్రకటన 20:11-15లో, దృష్టి నిలిపింది, దేవుని ప్రేమ వాక్కులను నిరాకరించినవారి మీద. 21, 22 అధ్యాయాలవైపు మనం తిరిగి నీతిమంతుల గతిని చదువక ముందు, సాతానును వెంబడించినవారికి ఏమి సంభవించనైయుందో మనం చెప్పబడ్డాం.

### మరణాన్ని పాతాళలోకాన్ని రద్దు చేయడం

మన పాఠ్య భాగంలోని చివరి భాగం యిలాటి ప్రకటనతో ఆరంభమౌతుంది, "మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను" (14ఎ వ.). మరణము పాతాళలోకమను "అత్యాశగల సంతుష్టి చెందని రెండు ఘోర స్వరూపాలు" ప్రకటనలో

వ్యక్తీకరించబడ్డాయి.[42] తాము భక్షించినవాటిని వెలికి త్రోయునట్లు (వాంతి చేసికొనునట్లు) 13వ వచనంలో అవి బలవంత పెట్టబడ్డాయి. వాటి పని ముగిసినతోడనే, అవి తొలిగించబడ్డాయి. "కడపట నశింపజేయబడు శత్రువు మరణము" అని పౌలు తెలిపాడు (1 కొరింథీయులకు 15:26).

మరణమును పాతాళలోకమును "అగ్నిగుండములో" పడవేయబడెను. ఆ గమ్యాన్ని గూర్చి లేఖన భాగం ఈ గమనికను చేర్చుతుంది: "ఈ అగ్నిగుండము రెండవ మరణము" (14బి వ.).[43] బైబిలులో మరణము ఎడబాటు అనే భావంతో వినియోగింపబడింది. శరీరాత్మలు వేరుచేయబడినప్పుడు భౌతిక మరణము సంభవిస్తుంది (యాకోబు 2:26), మన పాపములు దేవునినుండి మనలను వేరు చేసేది ఆత్మ సంబంధమైన మరణం (ఎఫెసీయులకు 2:1; 1 తిమోతి 5:6; యెషయా 59:1, 2), మరియు "రెండవ మరణము" దేవునినుండి నిత్య ఎడబాటు (2 థెస్సలొనీకయులకు 1:8, 9; మత్తయి 7:23; 25:12 చూడు)!

**సిద్ధపడనివారి గమ్యం**

"రెండవ మరణము" "అగ్ని గుండములో" (14సి వ.). తరువాత అధ్యాయంలో మనం యిలా చదువుతాం, "పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము" (21:8). సాతాను స్నేహితులు అగ్ని గుండములో పడవేయబడ్డారు (19:20); సాతాను కూడ అక్కడనే పడద్రోయబడ్డాడు (20:10); ఇప్పుడు తమ జీవితాలు నడిపించుకొనుట కొరకు అపవాదిని వాని జతపనివారిని వెంబడించినవారు అందులో పడవేయబడను సిద్ధంగా ఉన్నారు.

ఈ భయంకరమైన స్థలము "అగ్ని గుండము" అని పిలువబడింది (మత్తయి 13:42). మరో చోట యిది "వెలుపటి చీకటి" అనబడింది (మత్తయి 22:13). నియమం ప్రకారం అగ్ని చీకటిని కాక వెలుగును కలిగిస్తున్నందున, వర్ణింప నశక్యమైనదానిని వర్ణించడానికి ప్రభువైన యేసు సింబాలిజంను ఉపయోగించినట్టున్నారు. దీన్నిబట్టి నరకము యొక్క భయంకరత్వాన్ని యిది తగ్గించడం లేదు, గాని అది తీవ్రం చేస్తుంది. రాత్రి భయములను గూర్చి ఆలోచించు; వాత వేసే సమయంలో కాలే వేదనను గుర్తు చేసికో. ఆ భయాన్ని బాధను కోట్లకొలది సార్లు ఎక్కువ చేయి, వాటిని అనంత కాలానికి పెంచు, వాటిని అనంతంవరకు హెచ్చించు. అయినా నరకం ఎంత భయంకరంగా ఉంటుందో. అయినా నరకం ఎలాగుంటుందో నీవు యింకను వ్యక్తపరచలేదు.

అనేకులు పరలోకమందు విశ్వసిస్తారు, కాని నరకమందు కాదు. ఏదియెలాగున్నా, ఒకదాన్ని బయలుపరచిన గ్రంథమే రెండవదానిని కూడ బయలుపరచింది. నరకాన్ని గూర్చి బైబిలు చెప్పింది నీవు నమ్మలేకపోతే, పరలోకాన్ని గూర్చి అది చెప్పింది నీవు నమ్మలేవు. మనుష్యులకు అది యిష్టమైనా, యిష్టం కాకపోయినా, "అగ్ని గంధకములతో మండు గుండమొకటి ఉంది."

మన లేఖన భాగం హృదయాన్ని పగుల గొట్టే ప్రతిపాదనతో తీర్మానం చేస్తుంది: నా ఆత్మమీద భారం లేకుండ నేను దాన్ని చదువలేను: "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును" (15 వ.). (పేజీ 147 చూడు.)

ఎవడును నశింపవలెనని దేవుడు యిచ్ఛయింపడు (2 పేతురు 3:9). నరకానికి పోకుండ నరులను ఆపడానికి ఆయన తన పక్షమైనదాన్ని జరిగించాడు. Burton Coffman యిలా వ్రాశాడు: "నాశన పాత్రుల శిక్షను ఏ నరుడును అనుభవించకుండ అరికట్టడానికి క్రీస్తు సిలువలో తన రుధిరము కారు కరములను విశాలంగా చాచారు; అయితే దీన్ని అలక్ష్యం చేయకోరిన మనుష్యులు వారు తప్పిపోయిన దాని ప్రతిఫలానికి సంపూర్ణ బాధ్యత వహించవలసియుంటుంది."[44]

తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయిదవ వాస్తవం, అది అయిపోయిన తరువాత, నీవు పరలోకానికి గాని నరకానికి గాని పంపబడతావు.

## ముగింపు

Glen Pace ప్రసంగాల్లో ఒకదాని ముగింపు వద్ద, తాను ప్రభువునొద్దకు రావాలని ఒకడు కోరుకున్నట్టు చెప్పాడు. Pace భయంకరమైన తన కలను చెప్పాడు: అది తీర్పు దినం, ప్రభువు జీవగ్రంథములోనుండి చదువుతున్నారు. "భళా మంచి (దాసుడా)" అంటూ దేవుడు మొదటివానికి రెండవవానికి చెప్పాడు! ఆ మనుష్యుని పేరు ఎక్కడ ఉండాలో ప్రభువువారు అక్కడికి వచ్చారు, అయితే ఆ మనిషి అతని పేరు వినలేదు. ఆ మనిషి సింహాసనం వెనుకకు వచ్చి ప్రభువువారి భుజాలమీదుగా జీవగ్రంథములోనికి తొంగి చూచాడట. అతని పేరు కొట్టివేయబడినట్టు చూచి భయాక్రాంతుడయ్యాడు! "క్రైస్తవుడిగా నేను ఏమి చేయాలో నాకు తెలుసు, కాని దాని చేయ నిరాకరించాను. ఇప్పుడు నేను తిరిగి రాగోరుతున్నాను. గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథంలో నా పేరు తిరిగి రావాలని కోరుకొంటున్నాను!" అని అతడు సువార్తికునితో ఒప్పుకున్నాడు![45]

ప్రకటన 20లోని కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. అయితే మహా గొప్ప ప్రాముఖ్యమైన విషయం గ్రహించడానికి కష్టమయ్యింది కాదు. Jay Lockhart బహు ఉత్తమమైన సలహా యిచ్చాడు: "ఊహ యొక్క ఉద్రేక భావాలతో చిక్కుబడకుండ, మన పేర్లు జీవగ్రంథమందు వ్రాయబడినవనే నిశ్చయత కలిగియుందాం."[46]

నీ పేరు గొఱ్ఱెపిల్ల జీవగ్రంథమందు వ్రాయబడియుందా? మారుమనస్సు, బాప్తిస్మము అనేవాటి ద్వారా నీ విశ్వాసాన్ని ప్రభువైన యేసునందు వ్యక్తపరచావా (అపొస్తలుల కార్యములు 2:37, 38; గలతీయులకు 3:26, 27)? నీవు దేవునికి నమ్మకస్థుడవుగా నిలిచావా (ప్రకటన 2:10; 3:5)? నీ పేరు ఎన్నడూ జీవ గ్రంథములో చేర్చబడక ఉన్నట్టయితే, ఒకవేళ అది తుడుపు పెట్టబడినట్టయితే, ఆలస్యం చేయకు, వెనుకాడకు. దాని విషయం నేడే జాగ్రత్త చేసికో!

## సూచనలు

[1]ఈ కథ సేకరింపబడిన మూలం Walter B. Knight, *Knight's Master Book of 4,000 Illustrations* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1956), 351. [2]Quoted in Clarence E. Macartney, *Macartney's Illustrations* (Nashville: Abingdon Press, 1946), 198-99. [3]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 259. [4]T. F. Glasson, *The Revelation of John*, The Cambridge Bible Commentary on the New English Bible Series (Cambridge, England: Cambridge University Press, 1965), 113n. [5]అంత్య తీర్పు ఉందని దానికి ప్రకటన 20:11–15 యొక్క దృశ్యం మాదిరియని ఒప్పుకునేవారితో ప్రకటన 20:11–15 ఈ లోకానికి సంబంధించిన తీర్పు అనేవారితో నాకు పెద్ద తగవు లేదు. [6]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 111. [7]W. B. West Jr., *Revelation Through First-Century Glasses*, ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 145. [8]నాల్గు లేక అంతకంటె ఎక్కువ తీర్పులున్నాయని అనేకమంది డిస్‌పెన్‌షనలిస్టుస్ ఉపదేశిస్తారు. పలు తీర్పులను "నిరూపించడానికి" ఉపయోగించిన ఈ లేఖనం మీద చూడు: Frank Pack, *Revelation*, Part 2, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 56-57. (ఇదే చర్చకొరకు ఈ పుస్తకంలో "క్రీస్తుతో కూడ ఏలుతున్నారు!" అనే పాఠం చూడు.) [9]Edward A. McDowell, *The Meaning and Message of the Book of Revelation* (Nashville: Broadman Press, 1951), 201. [10]ఈ వాక్యము సేకరించబడినది: Tommy South, "The Great White Throne," *Truth for Today* (January 1989): 20.

[11]మత్తయి 19:28; లూకా 1:32; అపొస్తలుల కార్యములు 2:30; హెబ్రీయులకు 1:8; 12:2; ప్రకటన 3:21; 12:5లను చూడు. [12]మత్తయి 25:31; యోహాను 5:22, 23; 2 తిమోతి 4:1; ప్రకటన 19:11 చూడు. నీతిమంతులకు జీవ కిరీటము మరియు జీవ వృక్షఫలమును భుజింపనిత్తునని ప్రకటన 2:7, 10లో ప్రభువు తెలిపారు. యేసు న్యాయాధిపతి అనేదానికి ప్రాథమిక ఆక్షేపణ ఏమంటే, ప్రకటనలో యింతవరకు దేవుడు సింహాసనము మీద ఆసీనుడై యున్నట్టు నొక్కి చెప్పబడింది. తీర్పు సింహాసనము మీద తండ్రియా, కుమారుడా అనేది అంత ప్రాముఖ్యమయ్యింది కాదు. ఒకరు ఏమి చేస్తారు, అదే యింకొకరు చేసినట్టును చెప్పనగును. వారిద్దరు ఏకమైయున్నారు (యోహాను 10:30; 14:10). అంటే, వారిద్దరు ఒక వ్యక్తి అని కాదు. కాని తండ్రి కుమారుడు అనేవారు "దేవత్వంలోను, ఉద్దేశంలోను, పనిలోను ఒక్కటైయున్నారు" (Homer Hailey, *Revelation: An Introduction and Commentary* [Grand Rapids, Mich.: Baker Book House, 1979], 400). [13]Shelly, 112. [14]కీర్తన 102:25, 26; యెషయా 40:8; 51:6; హెబ్రీయులకు 1:10, 11; 12:27లను చూడు. [15]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 95. [16]Quoted in Craig Brian Larson, ed., *Contemporary Illustrations for Preachers, Teachers, & Writers* (Grand Rapids, Mich.: Baker Books, 1996), 123. [17]Metzger, 95. [18]KJVలో "నరకము" అని ఉంది గ్రీకులో పదం. ["Hades." అంటే అక్షరార్థంగా "అదృశ్యమైన" అని అర్థం. శరీరములు లేని మృతులు ఉండే "అదృశ్య లోకాన్ని" యిది సూచిస్తుంది. యేసు ఆత్మ ఆయన మృతిపొందిన తరువాత పాతాళ లోకానికి వెళ్లింది (అపొస్తలుల కార్యములు 2:31). అదృశ్య లోకం యొక్క తేటైన రూప చిత్రం లూకా 16:19–31లో కన్పిస్తుంది. ప్రకటన 1:18లో KJV "నరకము" అని అంది (6:8; 20:13, 14ల్లో) "Hades"ను నరకమని, *gehenna*ను నరకమని KJV తర్జుమా చేయడం తికమకగా ఉంది (*gehenna* దుష్టుల నిత్య నివాసం, "Hades" కాదు).] [19]Leon Morris, *Revelation*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 235. [20]ప్రకటన, పుస్తకం 2లో "ఉరుముతున్న డెక్కల ధ్వనులు" మరియు "నో సర్‌ప్రైజ్!" అనే పాఠాలను చూడు.

[21]"సముద్ర దిగంతములలో సహితము" ఎవడును దేవుని యొద్దనుండి దాగలేడు అని నొక్కి చెప్పడానికి 13ఎ ని కొందరు రచయితలు సూచించారు. దేవుని తీర్పునుండి పాపులు తప్పించుకోలేరు అని భావం. [22]క్రొత్త నిబంధనలో, పునరుత్థానానికి సంబంధించిన ఎక్కువ లేఖన భాగాలు నీతిమంతులకు సంబంధించినవే. మహిమకును, ఘనతకును పునరుత్థానం పొందడంలో ఉల్లసించగలరు. కానప్పటికిని, పునరుత్థానం అందరిదని – నీతిమంతులకును అనీతి మంతులకును కలుగును అని మనం చూచిన లేఖన భాగాలు తెలుపుతాయి. [23]నీతిమంతులు చనిపోయిన తోడనే నేరుగా

పరలోకానికి వెళ్లతారని ఈ ప్రజలు సాధారణంగా ఉపదేశిస్తారు. తాను చనిపోయినప్పుడు క్రైస్తవుడు "ప్రభువుతోనుండ" వెళ్లుతాడని కొన్ని లేఖనాలు ఉపదేశిస్తుంది నిజమే (2 కొరింథీయులకు 5:8; ఫిలిప్పీయులకు 1:23); ఏదియెలాగున్నా, మృతుల యొక్క మధ్యగల స్థితిని కాదని చెప్పడం ఈ లేఖనాల ఉద్దేశం కాదు గాని నమ్మకస్థులైనవారికి మరణం విజయమని అవి నొక్కి చెప్పుతాయి. నీతిమంతులు తీర్పులో ఉండరు అని నమ్మేవారు కూడ "తీర్పులోనికి రాక" అనే లేఖనాన్ని కోట్ చేస్తారు (యోహాను 5:24); కాని ఆలాటి లేఖనాల్లో "తీర్పు" అనేది శిక్షావిధి కాని తీర్పు దినం కాదు. అదృశ్య లోకము, పునరుత్థానము, తీర్పు అనే సాధారణమైన బైబిలు ఉపదేశం ఏమంటుందంటే, చనిపోయినవారందరు ప్రస్తుతం తీర్పుకొరకు వేచియున్నారు అని. ఉదాహరణకు, "ప్రభువునొద్ద నివసించడానికి యిష్టపడుతున్నామనే" లేఖన భాగం తరువాత, మనమందరము క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షం కావాలని తెలుపుతుంది (2 కొరింథీయులకు 5:8, 10). మరోవైపు, తీర్పుకొరకు వేచియున్న పరిశుద్ధులు సంతోషంగా ఉన్నట్టు (ఎందుకంటె వారు క్రీస్తు రక్తముచే రక్షింపబడ్డారని వారికి తెలుసు) అదే సమయంలో అనీతిమంతులు బహుగా *దుఃఖభరితులైయుంటారు* (లూకా 16:19–31). [24]ముందుగానే నొక్కి చెప్పినట్టు, ప్రకటన 20:11–15 యొక్క ప్రాథమిక ఉద్దేశం ఏమంటే, సాతానును, ఆ రెండు మృగాలను వెంబడించినవారి నిత్య గమ్యాన్ని చూపడం. (విశ్వాసుల గమ్యం 21, 22 అధ్యాయాల్లో చర్చించబడింది.) [25]ఉదాహరణకు, అల్పులేమి ఘనులేమి అందరు సింహాసనం ఎదుట నిలుస్తారు; మరణం, పాతాళ లోకం, సముద్రం వశంలో ఉన్నవారందరు ప్రభువు ఎదుట నిలుస్తారు. [26]పరిశుద్ధులకు సంబంధించినంతవరకు, తీర్పు దినము యొక్క ఉద్దేశం, నీతిమంతులు న్యాయ నిరూపణ చేయడం, అన్యాయంగా నేరం మోపబడినవారిని నేనెరుగుదును, వారు నిర్దోషులని చూపించే "ఒకనాడు కోర్టులో" వారు కోరుకుంటారు. [27]ఒక కష్టమైన ప్రశ్న ఏమంటే, "మరణంనుండి తన స్థితి ఏమో తన గమ్యమేమో ఎరిగిన తరువాత తీర్పు ఎందుకు?" అనేది (లూకా 16:19–31 చూడు). తీర్పు దినము అనే కరపత్రికలో నేను ఈ జవాబును ప్రతిపాదించాను: "నిర్దోషత్వమో లేక దోషమో అది తీర్మానించడం కాదు గాని, న్యాయం చూపడం తీర్పు చెప్పడమైయుంటుంది" ("గ్రంథములు తెరువబడినప్పుడు" [Pasadena, Tex.: Haun Publishing Co., n.d.], 9). "నీతిమంతులకు బహుమానాలు యివ్వడానికిని, దుష్టులకు శిక్ష విధించడానికిని ప్రాథమికంగా ఈ సందర్భం ఉండబోతుందని" Homer Hailey సలహా యిచ్చాడు (399). [28]దానియేలు 7:10 చూడు. అక్కడ, ఆ మృగాన్ని గూర్చి ఆ గ్రంథాల్లో నిందాస్పదమైన సందేశమే కలిగియుంది. [29]యిర్మీయా 17:10; మత్తయి 25:34–36; 2 కొరింథీయులకు 5:10; 11:15; 2 తిమోతి 4:14లు చూడు. [30]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 366.

[31]Albertus Pieters, *Studies in the Revelation of St. John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 313. [32]Caird, 259. [33]"జ్ఞాపకము" అనే పద ప్రయోగం అనుకూలమైన రూపంలో ఉపయోగించబడింది. మన పాపములు క్షమింపబడిన తరువాత, ఆయన వాటిని మనకు విరోధంగా ఉంచడు అనే భావంతో దేవుడు "జ్ఞాపకము" చేసికొనడని చెప్పబడింది. [34]Harold Hazelip, *The Lord Reigns: A Survey of the Book of Revelation* (Abilene, Tex.: Herald of Truth, n.d.), 22. [35]ఈ పేరును "నోబెల్" అని ఉచ్చరిస్తారు. [36]Craig Brian Larson, ed., *Illustrations Preaching and Teaching From Leadership Journal* (Grand Rapids, Mich.: Baker Books, 1993), 123. [37]Roper, 15. [38]ఈ ప్రతిపాదనను దానియేలు 12:1తో పోల్చు. అది తప్పించుకొనేవారిని గూర్చిన రికార్డు. [39]22:19లో "జీవగ్రంథమని" KJV అంది, కాని ఈ స్థలంలో చేతి ప్రతులలో "జీవ వృక్షము" అని ఉంది. [40]ప్రకటన, పుస్తకం 2లో కన్పించే "గతంలో జీవిస్తుండిన సంఘం" అనే పాఠంలో జీవగ్రంథము అనేదానిమీద చర్చను చూడు. ఈ పాఠంలో, జీవగ్రంథమును గూర్చి బైబిలు ఏమి చెప్పుతుందో నీవు రివ్యూ చేయవచ్చు.

[41]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 95. [42]ఈ వాక్యము దాని తరువాతది సేకరింపబడిన మూలం: Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 273. [43]"రెండవ మరణము" అనే ప్రయోగం గతంలో స్ముర్న సంఘము యొక్క ఉత్తరంలో ఉపయోగించబడింది (2:11). "ధనముగల పేద సంఘం" అనే పాఠం, ప్రకటన పుస్తకం 1లో చూడు. [44]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 478. మునిగిపోతున్నవానికి నీవు తాడు విసరివేసినప్పుడు,

అతడు దాన్ని పట్టుకొనడానికి నిరాకరించినట్టయితే, తన చర్యకు తానే బాధ్యత వహించవలసియుంటుంది. [45]జడ్‌సోనియా క్రీస్తు సంఘం, జడ్‌సోనియా, ఆర్కన్‌సాస్‌లో జనవరి 5, 1997లో Glen Pace చేసిన ప్రసంగంలో ఈ సంగతి చెప్పబడింది.
[46]Jay Lockhart, "The Millennial, 2," *Truth for Today* (January 1989): 18.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటన 20:11-15 యొక్క ప్రాథమిక ఉద్దేశమేమి? ఇందులో నీకు సందేశముందా?
2. ఈ పాఠం ప్రకారం తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన మొదటి వాస్తవమేమి?
3. బైబిలు ప్రకారం, ఎన్ని అంత్య తీర్పు దినాలు ఉన్నాయి?
4. తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన రెండవ వాస్తవమేమి?
5. ప్రకటన 20:11లో సింహాసనం మీద ఆసీనులైయున్నదెవరు? ఆయన దేవుడైయున్నా లేక క్రీస్తు అయ్యున్నా అది వ్యత్యాసాన్ని కలిగిస్తుందా?
6. తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన మూడవ వాస్తవమేమి?
7. మృతులైనవారందరు, నీతిమంతులు, అనీతిమంతులు అందరు సాధారణమైన పునరుత్థానంలో పాలుపొందుతారని ఉపదేశించే ఒకటికంటె ఎక్కువ లేఖన భాగాలను పేర్కొనుటకు సిద్ధముగా ఉండుము.
8. తీర్పు దినాన నీతిమంతులు ప్రభువు సముఖంలో నిలుస్తారా?
9. తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన నాల్గవ వాస్తవమేమి?
10. తీర్పు దినాన తెరువబడే "గ్రంథాలు" ఏవి?
11. "మన క్రియల చొప్పున" తీర్పు తీర్చబడేది ఏ భావంలో?
12. నీ జీవిత రికార్డు మీద నీ పాప కార్యములు కనబడ ఎలా నిశ్చయం చేసికొనగలవు?
13. తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయివద వాస్తవమేమి?
14. నరకము అనే స్థలము యొక్క వాస్తవాన్ని బైబిలు బోధిస్తుందా?
15. నరకాన్ని వర్ణించడానికి ఉపయోగింపబడిన పదాలు అలంకారమైనవైతే, నరకం కూడ అలంకారమైనదియు, నరకం అంత "భయంకరమైనది కాదా"?
16. నీవు నరకానికి వెళ్లగోరుతున్నావా? నీవు వెళ్లకుండ ఎలా నిశ్చయం చేసికొనగలవు?



నాల్గవ రౌతు (6:8)



తీర్పు దృశ్యము (20:11-15)